కమీషనర్ గారు ఇదో

అవినీతి అధనపు అంతస్తు నిర్మాణం

-పట్టించుకోని ప్లానింగ్ శాఖ అధికారుల

గోపాలపట్నం, ఫిబ్రవరి 26, (ప్రజా కలం).... మహా విశాఖ జోన్ 8 కార్యలయం పరిధి 90 వ వార్డు, బాజీ జంక్షన్ ప్రాంతం సచివాలయం 1086469 సాక్షిగా అనధికారికంగా నిర్మించిన అధనపు అంతస్తు కు ప్లానింగ్ శాఖ అధికారులు కొమ్ము కాయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. సదరు యజమానితో కుమ్మకై ప్రభుత్వాన్ని వెూసం చేసి జేబులు నింపుకుంటున్నారు. పత్రికల్లో వార్తలు వచ్చినా కనీసం చలనం లేకుండా వ్యవహరించడం వీరి పనితనానికి నిదర్శనం. బిల్డర్ ఇచ్చిన లంచాలకు దాశోహమైపోయి వారి అడుగులకు మడుగులు ఒత్తుతూ కాలయాపన చేస్తున్నారని గుసగుసలు విన్పిస్తున్నాయి. సదరు బిల్డర్కు చెంచాగిరి చేసే ప్లానింగ్ శాఖ అధికారులు ఉన్నంత వరకు జోన్ 8 లొ ఇలాంటి అక్రమ అధనపు అంతస్తులకు కొదవ ఉండదని పలువురు వ్యక్తం చేస్తున్నారు. దీనిపై మహా కమిషనర్ సాయి కాంత్ వర్మ దృష్టి పెట్టి ప్లానింగ్ శాఖ లొ పందికొక్కులను అరికట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

అర్ధ సెంచరీ చేసిన ఎంవీవీ

పార్టీ శ్రేణులు అభిమానుల మధ్య భారీ కేక్ కటింగ్

దారి పొడవునా హారతులతొ స్వాగతం పలికిన మహిళలు.

12వ వార్డులో 50వ రోజుకు చేరుకున్న పాదయాత్ర.

విశాఖపట్నం, ఫిబ్రవరి 27, (ప్రజా కలం).... ఎంవీవీ పాదయాత్ర చేపట్టి 50 రోజుల మైలు రాయి దాటడంతొ ప్రజలు బ్రహ్మరథం పడుతూ దారిపొడుగన హారతులతొ స్వాగతం పలికారు. సింహగిరి కాలనీ, వినాయక నగర్, పెదగదిలి, ప్రాంతాలలో వార్డు కార్పొరేటర్ అక్రమాని రోహిణి రామన్తో కలిసి ఎంవీవీ పాదయాత్ర నిర్వహించారు. విశాఖ తూర్పు నియోజకవర్గం లో 50 రోజుల నుంచి చేస్తున్న సుదీర్ఘ పాదయాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని వారి నుండి ఆదరణ అభిమానము ద్వారానే 50 రోజులు పాదయాత్ర చేశామని, గడపగడపకు వెళ్లేటప్పుడు వారి వారి సమస్యలను తెలుసుకుంటూ సత్వర చర్యలు వెంటనే చేస్తున్నామని ఈ సందర్భంగా ఎంవీవీ సత్యనారాయణ తెలిపారు. ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ సారధి గా గడపగడపకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించారని రానున్న ఎన్నికల్లో మరల ఏపీ సీఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాదయాత్ర 50 రోజులు పూర్తయిన నేపథ్యంలో అభిమానులు కార్యకర్తల మధ్య సమక్షంలో భారీ కేక్ ను కట్ చేసి అందరికి పంచిపెట్టారు. కార్యక్రమంలో మహిళలు పార్టీ శ్రేణులు, అభిమానులు, పలు కార్పోరేషన్ డైరెక్టర్లు, చైర్మన్లు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువత ఆసక్తి రంగాల వివరాలు సేకరించాలి

జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్

విశాఖపట్నం, ఫిబ్రవరి 27, (ప్రజా కలం).... నిరుద్యోగ యువత విద్యార్హతల మేరకు, వారు ఆసక్తి చూపే రంగాల్లో నైపుణ్య శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పించేందుకు అవసరమైన వివరాలు సేకరించాలని జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిని ఆదేశించారు. ఇందుకు నిర్ణిత పట్టికను సంబంధిత అధికారులకు అందజేయాలని అన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పించే నేపథ్యంలో ప్రాథమిక సమావేశం జెసి అధ్యక్షతన మంగళవారం ఉదయం ఆయన ఛాంబరులో నిర్వహించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో నిరుద్యోగ యువతను గుర్తించి, వారి విద్యార్హతలకు తగిన ఉపాధి కల్పించేలా నైపుణ్య శిక్షణను ఇవ్వాలని అన్నారు. ఇందుకు యువత ఆసక్తి చూపే రంగాలు, పనిచేయ బోయే ప్రాంతాలపై వివరాలను సేకరించాలన్నారు. దీనిపై యువతకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. తొలుతగా గాజువాక నియోజక వర్గ పరిధి లోని నిరుద్యోగ యువత వివరాలను సేకరించాలని, ఆ తదుపరి ఆయా అధికారులు చేపట్టవలసిన చర్యలపై ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని వివరించారు. ఈ ప్రక్రియ రానున్న రెండు వారాల్లో పూర్తిచేయాలని జేసీ స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె. సాయికృష్ణ చైతన్య, జిల్లా పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ సిహెచ్.గణపతి, సెట్వీస్ సీఈఓ డి.కీర్తి, నేక్ సహాయ సంచాలకులు రవి కుమార్, జిల్లా యువజన అధికారి జి. మహేశ్వరరావు, కార్మిక శాఖ సహాయ కమీషనర్ ఎస్.మోహనలక్ష్మి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి ఉత్సవాలకు శ్రీశైలం ఆహ్వానం

విశాఖ పెందుర్తి, ఫిబ్రవరి 27, (ప్రజా కలం).... శివరాత్రి సందర్భంగా శ్రీశైలం దేవస్థానం చేపట్టే బ్రహ్మోత్సవాలకు విశాఖ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములను ఆహ్వానించారు. ఈ మేరకు శ్రీశైలం పండితులు, అధికారులు మంగళవారం పీఠాన్ని సందర్శించారు. బ్రహ్మోత్సవాలలో పాల్గొని శివ భక్తులకు అనుగ్రహ భాషణం అందించాలని కోరారు. శ్రీశైలం దేవస్థానం ఘనాపాటి గంటి రాధాకృష్ణ తదితర పండితులు పీఠాధిపతులను కలిసిన వారిలో ఉన్నారు



ఆర్కే ఎందుకు వెళ్లారు... మళ్లీ వచ్చారు

గుంటూరు : మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి బౌన్స్ బ్యాక్ అయ్యారు. తనకు కోపం వచ్చినప్పుడు ఎంత వేగంగా.. దూరంగా జరిగిపోతారో, తగ్గిన వెంటనే అంతే వేగంగా దగ్గరికొస్తానని చెప్పేశారు. తాను సొంత గూటికి చేరినట్టు సింబాలిక్‌గా సీఎం జగన్ ఫోటోను తన వాట్సాప్ డీపీగా మార్చేశారాయన. తర్వాత నేరుగా సీఎం జగన్‌ను కలిశారు. 2014, 2019 ఎన్నికల్లో మంగళగిరి నుంచి గెలిచారు ఆర్కే. అయితే 2019 విజయాన్ని సంచలనంగా చెప్పుకోవచ్చు. టీడీపీ ముఖ్యనేత లోకేష్‌ను ఓడించడంతో అప్పట్లో ఆర్కే పేరు మోగిపోయింది. అలాంటి వ్యక్తి సడన్‌గా వైసీపీకి దూరమవుతూ వచ్చారు. వైసీపీ అధికారం లోకి రాగానే తనకు మంత్రి పదవి వస్తుందని ఆశపడ్డారాయన. కానీ.. ఆ ఛాన్స్ దక్కపోవడంతో క్రమంగా అధిష్టానంతో గ్యాప్ పెరిగిందట. ఇక ఆ తర్వాత కూడా నియోజకవర్గంలో అభివృద్ధి పనుల బిల్లులు రావడం లేదని అసహనం పెరిగిపోయింది. నియోజకవర్గ అభివృద్ధి కోసం 1200 కోట్ల రూపాయల నిధుల్ని కేటాయించి తర్వాత మర్చిపోయారని కూడా అప్పట్లో ఆక్షేపించారు ఆర్కే. ఆ తర్వాత సడన్‌గా తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు.

తన కుటుంబానికి తనకు అత్యంత ఇష్టమైన రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి రుణపడి ఉంటానని, ఆయన బిడ్డ షర్మిల తో రాజకీయ ప్రయాణం చేస్తానని చెప్పారు. చెప్పినట్టుగానే తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరారు ఎమ్మెల్యే. అయితే అక్కడ ఏం జరిగిందో ఏమోగానీ.. నెల రోజులు తిరక్కుండానే గోడకు కొట్టిన బంతిలాగా సొంత గూటికి రీ ఎంట్రీ ఇచ్చేశారు మంగళగిరి ఎమ్మెల్యే. దీంతో అసలాయన ఎందుకు పార్టీ మారారు? మళ్ళీ వెంటనే ఎందుకు వెనక్కి వచ్చేశారన్న చర్చ జరుగుతోంది. గతంలో ఆర్కే ఆరోపించినట్టుగా పెండింగ్ బిల్లుల్ని క్లియర్ చేస్తామని ప్రభుత్వ పెద్దలు చెప్పారా? లేక పార్టీలో సముచిత స్థానం ఇస్తామని ఆఫర్ చేశారా? అన్న ప్రశ్నలు వస్తున్నాయి. అయితే, ఆయన వర్గం వెర్షన్ మాత్రం వేరుగా ఉంది. నియోజకవర్గంలో ఆయన్ని వ్యతిరేకించే నాయకులందర్నీ అధిష్టానం కట్టడి చేసిందని, ఈసారి కూడా మంగళగిరిలో లోకేష్‌ని ఓడించేందుకు కావాల్సిన అస్త్ర శస్త్రాలన్నిటిని సిద్ధం చేసుకునే క్రమంలోనే ఆయనకు పిలుపు వచ్చిందని చెబుతున్నారు సన్నిహితులు. ఈ టైంలో తాను వైసీపీలో చేరితే బాగుంటుందన్న సన్నిహితులు, బంధువుల సూచనలు మేరకే ఆయన మనసు మార్చుకున్నారట. దీనికి తోడు ఆర్కే సోదరుడు, ఎంపీ అయోధ్యరామిరెడ్డి, ఆయన బావ మరిది, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి లాంటి నాయకులు వైసిపి లో ఉన్నారు. ఈ పరిస్థితుల్లో తాను ఒంటరిగా బయటకు వచ్చి, అందులోను, కాంగ్రెస్ లాంటి పార్టీలో సాధించేది ఏమీ లేదని, బలమైన పార్టీలో ఉండటమే కరెక్ట్ అని గ్రహించినట్టు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుత మంగళగిరి సీటు బీసీలకు కన్ఫామ్ చేసినందున ఆ అభ్యర్థికి మద్దతు ప్రకటిస్తూ ఎమ్మెల్యే ఆర్కే పని చేస్తారని ఒక వర్గం చెబుతుంటే? మరొక వర్గం మాత్రం గుంటూరు లేదా పల్నాడు జిల్లాలో ఏదో ఒక నియోజకవర్గం నుంచి ఆయన పోటీ చేస్తారని అంటోంది.

ఆయన్ని తిరిగి పార్టీలోకి తీసుకురావడంలో కీలకంగా వ్యవహరించిన ఎంపీ అయోధ్య రామిరెడ్డే సీటు కూడా ఇప్పిస్తారన్నది మరో ప్రచారం. మొత్తంగా అసలు పార్టీ వదిలి ఎందుకు వెళ్లారో తిరిగి ఎందుకు వచ్చారో అన్నట్లు ఉంది ఆర్కే వ్యవహారం. మరి అనుకున్నట్లుగా ఎమ్మెల్యే మంగళగిరిలో పార్టీ గెలుపు బాధ్యతలు మాత్రమే తీసుకుంటారా? లేక ఉమ్మడి జిల్లాలో ఏదో ఒక నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారా? అన్న పాయింట్ చుట్టూ ప్రస్తుతం కొత్త చర్చ మొదలైంది.

కూటమిలో బీజేపీ లెక్కేంటీ...

విజయవాడ : మొత్తానికి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ప్రధాన ప్రతిపక్ష పార్టీలైన టిడిపి, జనసేన సంయుక్తంగా అభ్యర్థులను ప్రకటించాయి. తొలి విడతలో భాగంగా 118 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాయి. పొత్తులో భాగంగా జనసేనకు 24 అసెంబ్లీ, మూడు పార్లమెంటు స్థానాలను కేటాయిస్తున్నట్టు చంద్రబాబు ప్రకటించారు. ఇక టిడిపి తరఫున 94 మంది అభ్యర్థుల పేర్లను చంద్రబాబు వెల్లడించారు. నిన్నటి వరకు బిజెపి కూడా టిడిపి, జనసేన కూటమిలో కలుస్తుందని అందరూ భావించారు. చివరికి చంద్రబాబునాయుడు కూడా అదే విధమైన సంకేతాలు ఇచ్చారు. అభ్యర్థుల ప్రకటన విషయంలోనూ ఆయన అదే ధోరణి ప్రదర్శించారు. కానీ చివరి నిమిషంలో ఏం జరిగిందో తెలియదు గానీ మొత్తానికి ఈ కూటమిలో కమలం ప్రస్తావన కనిపించలేదు. మొదటి విడతలో సీట్ల కేటాయింపులకు సంబంధించి కమలం పార్టీ ప్రస్తావన లేదు కదా అని విలేకరులు అడిగినప్పుడు "జనసేన పార్టీతో మా పొత్తు ఖరారైంది. అందులో భాగంగానే తొలి విడత సీట్లు ప్రకటించాం. ఒకవేళ మాకూటమిలోకి బిజెపి కలసి వస్తే అప్పుడు వారితో పొత్తు గురించి ఆలోచిస్తాం.. ప్రస్తుతానికయితే తొలి విడత స్థానాలు ప్రకటించాం. అతి త్వరలో రెండవ విడతలో అభ్యర్థుల వివరాలను వెల్లడిస్తామని" చంద్రబాబు ప్రకటించారు.. మరోవైపు మాకూటమికి బిజెపి ఆశీస్సులు ఉంటాయని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. రెండు పార్టీల అధినేతలు బిజెపితో పొత్తుపై విరుద్ధమైన ప్రకటనలు చేసిన నేపథ్యంలో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తో చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. పలు విషయాల గురించి చర్చించారు. వారిద్దరి మధ్య జరిగిన సంభాషణలో పొత్తు గురించి ప్రస్తావన వచ్చింది. అనంతరం సీట్ల విషయంలోనే ఏకాభిప్రాయం కుదరకపోవడంతో పొత్తు పొడవ లేదని సమాచారం. ఇందులో భాగంగానే శనివారం వెల్లడించిన సీట్ల వివరాలలో బిజెపి ప్రస్తావనలేదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.. ఒకవేళ బిజెపితో పొత్తు అనేది కుదిరి ఉంటే ఈ సీట్ల టైపులో ఆ పార్టీ అభ్యర్థులకు కూడా స్థానం దక్కేదని తెలుస్తోంది.. మరోవైపు టిడిపి ప్రతిపాదించిన సీట్ల కేటాయింపు నచ్చకపోవడం వల్లే బిజెపి ఈ పొత్తుకు దూరంగా ఉందని తెలుస్తోంది. "మొన్నటిదాకా బిజెపి మా కూటమిలో కలుస్తుందని చెప్పారు. అందరికీ ఆమోదయోగ్యమైన విధంగానే సీట్ల కేటాయింపు జరుగుతుందని చెప్పారు. అమిత్ షా కూడా పొత్తుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని చెప్పారు. కానీ సీట్ల కేటాయింపు విషయానికి వచ్చేసరికి బిజెపి ప్రస్తావన అందులో లేదని" రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. కలిసి వస్తే బిజెపితో పొత్తు అంటున్నారంటే.. ఇది ముడిపడే వ్యవహారం కాదని తెలుస్తోంది. జనసేన టిడిపి మొదటి విడత అభ్యర్థుల వివరాలు వెల్లడించిన నేపథ్యంలో.. బిజెపి ఎలా స్పందిస్తుందో వేచి చూడాల్సి ఉంది.

పార్వతిపురం ఎవరి ధీమా వారిదే

విజయనగరం : ఉమ్మడి విజయనగరం జిల్లాలోని మరో నియోజకవర్గం పార్వతీపురం. జిల్లాలు విభజన తరువాత ఈ నియోజకవర్గాన్ని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా పేరుతో ఏర్పాటు చేశారు. ఈ నియోజకవర్గంలో అత్యధికంగా ఇప్పటి వరకు 17సార్లు ఎన్నికలు జరిగాయి. 18వ ఎన్నికలకు నియోకజవర్గం సిద్ధం అవుతోంది. ఈ నియోజకవర్గంలో 1,93,314 మంది ఓటర్లు ఉండగా, పురుష ఓటర్లు 94,236 మంది ఉన్నారు. మహిళా ఓటర్లు 99,039 మంది ఉన్నారు. ఇప్పటి వరకు జరిగిన 17 ఎన్నికల్లో ఆరుసార్లు టీడీపీ, ఐదుసార్లు కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించగా, గడిచిన ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి విజయాన్ని దక్కించుకున్నారు. పార్వతీపురం నియోజకవర్గం 1952లో ఏర్పాటైంది. ఇప్పటి వరకు సాధారణ, ఉప ఎన్నికలతో కలిపి ఇక్కడ 17సార్లు ఎన్నికలు జరిగాయి. తొలి ఎన్నిక 1952లో జరగ్గా, కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన వీడీవీ దేవ్ తన సమీప ప్రత్యర్థి కేఎల్పీ నుంచి పోటీ చేసిన సీపీ నాయుడిపై 17,981 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1953లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన వీసీ దేవ్ తన సమీప ప్రత్యర్థి కేఎల్పీ నుంచి పోటీ చేసిన సీపీ నాయుడిపై 23,981 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1955లో జరిగిన ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన వీసీ దేవ్ వరుసగా మూడోసారి విజయం దక్కించుకున్నారు. తన సమీప ప్రత్యర్థి కేఎల్పీ నుంచి పోటీ చేసిన సీపీ నాయుడిపై 1391 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1962లో జరిగిన ఎన్నికల్లో వీసీ దేవ్ నలుగోసారి ఇక్కడి నుంచి విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన పీఎల్ నాయుడిపై 7437 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు. 1967లో జరిగిన ఎన్నికల్లో స్వతంత్ర పార్టీ నుంచి పోటీ చేసిన ఎంవీ నాయుడు ఇక్కడ విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన సీపీ నాయుడుపై 6906 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1972లో జరిగిన ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన సీపీ నాయుడి విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన ఎంవీ నాయుడిపై 10,570 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు. 1978లో జరిగిన ఎన్నికల్లో జనతా పార్టీ నుంచి పోటీ చేసిన సీపీ నాయుడు విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన వి కృష్ణమూర్తి నాయుడుపై 14,283 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1983లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసిన ఎంవీ నాయుడు ఇక్కడి నుంచి విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన డి పరశురామ్‌పై 9738 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు. 1985లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసిన ఎంవీ నాయుడు రెండోసారి విజయం సాధిచంఆరు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన డి పరశురామ్‌పై 16,002 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1989లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసిన ఎర్రా కృష్ణమూర్తి ఇక్కడ విజయం సాధించారు.

17 మంది జనసేన అభ్యర్థులేరి..

విజయవాడ : గడిచిన ఎన్నికల్లో జనసేన 130 స్థానాల్లో పోటీ చేసింది.. ఒకే ఒక్క స్థానంలో విజయం సాధించింది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గాజువాక, భీమవరం రెండు చోట్ల పోటీ చేసి ఓటమి పాలయ్యారు. జనసేన ఒక్క స్థానం మాత్రమే గెలుచుకున్నప్పటికీ ఏపీలో అధికారాన్ని తారుమారు చేసే బలాన్ని మాత్రం కూడదీసుకుంది. అలాంటి జనసేన నేడు 24 స్థానాలకు పడిపోయింది. మూడు పార్లమెంటు స్థానాలతో సరిపెట్టుకుంది. సొంత సామాజిక వర్గం నాయకులు హెచ్చరిస్తున్నప్పటికీ పవన్ కళ్యాణ్ 175 స్థానాలకు కనీసం పావు శాతం కూడా డిమాండ్ చేయకుండా కేవలం 24 అసెంబ్లీ, మూడు పార్లమెంటు స్థానాలకు ఓకే చెప్పడం పట్ల సొంత పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 24 స్థానాలకు గానూ శనివారం అప్పటికప్పుడు ఐదు స్థానాల్లో అభ్యర్థుల పేర్లు ప్రకటించిన నేపథ్యంలో జనసేనాని ఎన్నికలకు పూర్తిస్థాయిలో కసరత్తు చేయలేదని తెలుస్తోంది. చంద్రబాబు నాయుడుతో కలిసి ప్రకటించిన అభ్యర్థుల జాబితాపై జనసేన నాయకులు పెద్దవి విరుస్తున్నారు. వాస్తవానికి ఎన్నికల్లో ఎక్కువ స్థానాల్లో పోటీ చేయాలని కోరుకున్నప్పటికీ..

దానికి పూర్తి భిన్నమైన వాతావరణం కనిపిస్తుండడంతో జనసేన నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని, కాపు సామాజిక వర్గం వారికి రాజ్యాధికారం ప్రాప్తించాలని కోరుకుంటే.. ఈ సీట్ల పంపకాలు నిరుత్సాహా నికి గురిచేశాయని జనసేన నాయకులు అంటున్నారు. "అభ్యర్థుల పేర్లకు సంబంధించి టిడిపి పకడ్బందీగా జాబితా తో వచ్చింది. పవన్ కళ్యాణ్ మాత్రం అప్పటికప్పుడు తెల్ల పేపర్ మీద నాదెండ్ల మనోహర్ రాస్తే ప్రకటించారు. చంద్రబాబు మరోసారి సహజ నైజాన్ని బయట పెట్టుకున్నారు. చంద్రబాబు బయటికి చెప్పేదొకటి, లోపల చేసేదొకటి..

మారిపోతున్న రైల్వేస్టేషన్లు..

హైదరాబాద్ : భారతీయ రైల్వేలను కొత్త శిఖరాలకు తీసుకెళ్లడంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ నిరంతరం బిజీగా ఉన్నారు. సెమీ హైస్పీడ్ రైళ్లను నడపడం ద్వారా భారతీయ రైల్వేల సామర్థ్యాన్ని పెంచారు. ముఖ్యంగా రైల్వే మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేసేందుకు ప్రధాని మోదీ ప్రయత్నాలు చేస్తున్నారు. దీనికి సంబంధించి అమృత్ భారత్ స్టేషన్ల ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్ అండ్ కమ్యునికేషన్ క్యాంపెయిన్ కింద భారతీయ రైల్వేలకు ప్రధాని మోదీ పెద్ద బహుమతి ఇవ్వనున్నారు. అదే సమయంలో మేక్ ఇన్ ఇండియా వందే భారత్ రైలు కూడా 5 సంవత్సరాల ప్రయాణాన్ని పూర్తి చేసుకుంది.దేశవ్యాప్తంగా కొనసాగుతున్న 2000కు పైగా రైల్వే ప్రాజెక్టులకు ప్రధాని మోదీ ప్రారంభోత్సవంతో పాటు శంకుస్థాపన చేస్తారు. ఇందులో ముఖ్యంగా అమృత్ స్టేషన్, ఉన్నాయి.దేశవ్యాప్తంగా 553 రైల్వే స్టేషన్లు , 1,500 రోడ్డు ఓవర్‌బ్రిడ్జిలు, అండర్‌పాస్‌ల పునరాభివృద్ధికి పునాది రాయి వేయనున్నారు. 26 ఫిబ్రవరి, 2024 సోమవారం రోజున మధ్యాహ్నం 12.30 గం.టలకు దేశవ్యాప్తంగా రూ.41,000 కోట్ల విలువ గల సుమారు 2000 రైల్వే మౌళిక సౌకర్యాల కల్పన ప్రాజెక్టులను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్సు ద్వారా జాతికి అంకితం చేయనున్నారు.ప్రధాన మంత్రి తరచుగా రైల్వే స్టేషన్లలో ప్రపంచ స్థాయి సదుపాయాల కల్పన ఆవశ్యకతను ప్రస్తావిస్తున్న విషయం తెలిసిందే. ఈ దిశగా ఆయన అమృత్ భారత్ స్టేషన్ పథక కింద 553 రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధికి శంకుస్థాపన చేయడం పెద్ద ముందడుగు. 27 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఉన్న ఈ స్టేషన్లను రూ.19,000 కోట్లతో పునరాభివృద్ధి చేయడం జరుగుతుంది. ఈ స్టేషన్లు నగరాల ఇరువైపులను కలుపుతూ 'సిటీ కేంద్రాలుగా' వ్యవహరిస్తాయి. ఈ స్టేషన్లలో రూఫ్ ప్లాజా, సుందరీకరణ, అంతర్గత మోడల్ అనుసంధానం, మెరుగుపరిచిన ఆధునిక ముఖద్వారాలు, పిల్లల ఆటస్థలం, కియోస్క్‌లు, ఫుడ్ కోర్టులు వంటి సౌకర్యాలు కల్పించడం జరుగుతుంది. ఇవి పర్యావరణహితంగానూ, దివ్యాంగులకు సౌకర్యవంతగానూ తీర్చిదిద్దుతున్నారు. ఈ స్టేషన్ భవనాలను స్థానిక సంస్కృతి, వారసత్వం, రూపశైలితో కూడి ఉంటాయి., ప్రధాన మంత్రి రూ.385 కోట్ల వ్యయంతో పునరాభివృద్ధి చేయబడిన ఉత్తరప్రదేశ్, గోమతి నగర్ రైల్వే స్టేషన్‌ను ప్రారంభిస్తారు. భవిష్యత్తులో ఈ రైల్వే స్టేషనులో పెరుగనున్న ప్రయాణికుల రాకపోకలను దృష్టిలో ఉంచుకొని స్టేషన్‌కు వేర్వేరు ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను ఏర్పాటు చేయడం జరిగింది.ప్రధాన మంత్రి 24 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వ్యాప్తంగా రూ.21,520 కోట్ల వ్యయం కాగల 1500 రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు, అండర్ పాస్‌లకు కూడా శంకుస్థాపన, ప్రారంభోత్సవం ద్వారా జాతికి అంకితం చేయనున్నారు. ఈ ప్రాజెక్టులు రైలు ప్రయాణంలో రద్దీని తగ్గించడమే కాకుండా భద్రత, అనుసంధానంలో పెంపుదల, సామర్థ్యంలో పెరుగుదల, సమర్థతను పెంచుతాయి.

ఆగని పోకిరీలు.. శృతిమించుతున్న ఆగడాలు

హైదరాబాద్ : పార్కుల్లో కాస్త చాటు ప్రాంతం కనిపిందంటే పోకిరీలు చెలరేగిపోతున్నారు. చెట్టు, పుట్ట, గట్టు సహా సాధారణ ప్రజలు సేదతీరేందుకు ఏర్పాటు చేసిన బెంచీలను సైతం వదిలిపెట్టడం లేదు. పట్టపగలు బహిరంగ ప్రదేశాల్లో అసభ్య ప్రవర్తిస్తూ..అందరికీ ఇబ్బంది కలిగిస్తున్నారు. హైదరాబాద్ లోని ఇందిరాపార్కు, పబ్లిక్ గార్డెన్, దుర్గం చెరువు వంటి ప్రాంతాల్లో వీరి తాకిడి ఎక్కువగా ఉంది. ఇప్పుడు బస్టాండ్లు, రైల్వేస్టేషన్లలోనూ వీరి ఆగడాలు శృతిమించుతున్నాయి. ఇలాంటి వారి పట్ల హైదరాబాద్ పోలీసులు నిఘా పెట్టారు. బహిరంగ ప్రదేశాల్లో మహిళలు, యువతుల పట్ల అసభ్యంగా ప్రవర్తించే పోకిరీలపై నిఘు కొనసాగుతుంది. వారి అసభ్య ప్రవర్తనను రికార్డు చేసి అరెస్ట్ చేస్తామని హెచ్చరించారు. హైదరబాద్ లో పోకిరీల ఆగడాలు శృతిమించుతున్నాయి. ఆడపిల్లలు, మహిళలు ఒంటరిగా కనిపిస్తే వేధించడం, వెంటపడి ఏడిపించడం ఎక్కువయ్యాయి. అంతేకాకుండా బహిరంగ ప్రదేశాల్లోనే మహిళలతో అసభ్యంగా ప్రవర్తించే ఘటనలపై పోలీసులకు ఫిర్యాదులు వెల్లువెత్తున్నాయి. ఇలాంటి వారిపై ప్రత్యేకంగా నిఘా పెట్టిన హైదరాబాద్ పోలీసుల... రద్దీగా ఉండే బహిరంగ ప్రదేశాలలో మహిళలు, యువతుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే పోకిరీలను ఓ కంట కనిపెట్టేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. పోలీసులను చూస్తే వారు ఒక్కసారిగా పారిపోయే ప్రమాదముందని గ్రహించిన వారు..చాటుగా వారు చేసే అసభ్య ప్రవర్తనను రికార్డు చేయిస్తున్నారు. ఆ తర్వాత వివరాలు కనుక్కుని అరెస్ట్ చేస్తున్నారు. తప్పు చేసిన వారు తప్పిచుకోకుండా వీడియో సాక్ష్యం ఉంటుందని హైదరాబాద్ మహిళా సేఫ్టీ డీసీపీ కవిత తెలిపారు. ఇప్పటికే ఇలాంటి వారిని 12 మందిని అరెస్ట్ చేసి కోర్టుకు అప్పగించామన్నారు. కోర్టు ఆధారాలన్నీ పరిశీలించి వారికి జరిమానా విధించిందన్నారు. షీ టీమ్ నిరంతరం మహిళా రక్షణ కోసం పని చేస్తుందని, ఇబ్బందులుంటే వెంటనే షీ టీమ్స్‌ను ఆశ్రయించాలని ఆమె సూచించారు. మహిళలను వేధిస్తున్న ఫిర్యాదులు ఇటీవల కాలంలో భాగా పెరిగిపోతున్నాయని డీసీపీ కవిత తెలిపారు. యువతులను కాదు మహిళలను సైతం పోకిరీలు వేధిస్తున్నారని ఆమె వివరించారు. ముఖ్యంగా లేడీస్ హాస్టళ్లు, కళాశాలకు వెళ్లి వచ్చే దారులు, శివారు బస్టాండ్లల్లో వేధింపులు ఎక్కువయ్యయాన్నారు.అందుకే ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఉంచామని వివరించారు. పని ప్రదేశాల్లోనూ తోటి ఉద్యోగుల నుంచి ఏమైనా ఇబ్బందులు ఉంటే మహిళలు ధైర్యంగా వచ్చి ఫిర్యాదు చేయవచ్చన్నారు. కొందరు మహిళలు పరువు పోతుందని..ఆ తర్వాత వేధింపులు మరింత ఎక్కువ అవుతాయని భావించి బయటకు చెప్పుకోలేకపోతున్నారని...అలాంటి వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆమె హామీ ఇచ్చారు.అటు యువకుల తల్లిదండ్రులను సైతం పోలీసులు హెచ్చరించారు.తమ బిడ్డల ప్రవర్తనపై ఓ కన్నేసి ఉంచాలని సూచించా రు. అనవసరంగా కేసుల్లో ఇరుక్కుంటే వారి బంగారు భవిష్యత్ నాశనమవుతుందని తెలిపారు. ఇంటి నుంచే పిల్లల్లో మార్పు రావాలన్నారు. అలాగే మైనర్లు ఇష్టానుసారం బైకులపై చక్కర్లు కొడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని.. అలాంటి వారిపైనా చర్యలు తీసుకుంటామన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపైనా కేసులు నమోదు చేస్తామని హైదరాబాదా పోలీసులు హెచ్చరించారు. పోకిరీలు ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని డీసీపీ కవిత హెచ్చరించారు.

నిర్లిప్తంగా గులాబీ శ్రేణులు

హైదరాబాద్ : పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ మార్చి పదో తేదీలోపు రానుంది. తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ మొదటి విడతలోనే జరుగుతుంది. అయినా భారత రాష్ట్ర సమితి లో నిర్లిప్తత కనిపిస్తోంది. అభ్యర్థుల ఎంపిక.. ఎన్నికల వ్యూహంపై అసలు ఎలాంటి కసరత్తు చేయడం లేదు. కీలకమైన సమయంలో కేసీఆర్ ఫామ్ హౌస్‌కు పరిమితం కాగా కేటీఆర్ విదేశీ పర్యటనకు వెళ్లారు. నల్లగొండలో నిర్వహించిన కృష్ణా జలాల హక్కుల సాధన, కేఆర్ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింతపై జరిగిన బహిరంగ సభ తర్వాత వరుస కార్యక్రమాలు పెడతారని అనుకున్నారు. కానీ మళ్లీ ఎలాంటి ప్రణాళికలు సిద్ధం చేయలేదు. హైదరాబాద్‌లో భారీ బహిరంగసభ అని.. కేటీఆర్, హరీష్ పాదయాత్ర అని పార్టీ వర్గాల నుంచి లీకులు వస్తున్నాయి కానీ.. ఎన్నికల షెడ్యూల్ వస్తే ఇలాంటి వాటికి అవకాశం ఉండదు. కేసీఆర్ ఇప్పటి వరకూ వ్యక్తిగతంగా పార్లమెంట్ ఎన్నికల కోసం కసరత్తు చేశారేమో కానీ.. ప్రత్యేకంగా పార్టీ నేతలతో ఎలాంటి సమీక్షలు చేయలేదు. మూడు నాలుగు పార్లమెంటు సెగ్మెంట్లపై సమీక్షా సమావేశాలు, పార్లమెంటు సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై బీఆరెస్ ఎంపీలకు మార్గని ర్దేశం చేయడం మినహా అంత సీరియస్‌గా లేరనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. కాంగ్రెస్ నాయకత్వం రాష్ట్రంలో 17 పార్లమెంటు నియోజకవర్గాలకు ఆశావ హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించి, వాటిని పరిశీలించి ఢిల్లీలోని కేంద్ర ఎన్నికల కమిటీకి పంపించింది. ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు ఏ రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డిని ప్రజలకు పరిచయం చేశారు. పార్లమెంటు స్థానాలవారీగా కాంగ్రెస్ నాయకత్వం మంత్రులకు ఇప్పటికే బాధ్యతలు అప్పగించింది. మొత్తం 17 స్థానాలకుగాను కనీసం 14 స్థానాలను దక్కించుకోవాలని పార్టీ నాయకత్వం వ్యూహరచన చేస్తున్నదని సమాచారం. ఇప్పటికే అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా మంత్రులు సమీక్షలు నిర్వహించి, కార్యకర్తలను సన్నద్ధం చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో అనుకున్న విజయం కాకపోయినా ఎనిమిది అసెంబ్లీ సీట్లను గెల్చుకున్న బీజేపీ లోక్‌సభ ఎన్నికల్లో కూడా సత్తా చాటాలని భావిస్తున్నది. ఆ మేరకు రాష్ట్ర నాయకత్వం క్షేత్రస్థాయిలో ప్రచారం ముమ్మరం చేసింది. విజయ సంకల్ప యాత్రకు శ్రీకారం చుట్టారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జీ కిషన్ రెడ్డి, ఎంపీ బండి సంజయ్, మాజీ మంత్రి ఈటల రాజేందర్ విజయ సంకల్ప యాత్రల ద్వారా ఓటు బ్యాంకు పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. బీఆరెస్‌తోపాటు కాంగ్రెస్ పార్టీపై విమర్శల దాడి ఎక్కుపెడుతున్నారు. బీజేపీతో పొత్తు కోసం బీఆరెస్ తన శక్తియుక్తులను ప్రయోగిస్తున్నదన్న ప్రచారం జరుగుతోంది. కానీ బీజేపీ వైపు నుంచి సానుకూల సంకేతాలు రావడం లేదు. ఈ పొత్తుల అంశం ప్రచారంలోకి రాగానే ఎంపీ బండి సంజయ్ ఆగ్రహంతో ఊగిపోయారు. రెండు రోజుల క్రితం జరిగిన విజయ సంకల్పయాత్రలో సంజయ్ మాట్లాడుతూ, బీఆరెస్‌తో పొత్తు ఉండదని, పొత్తు ఉంటుందని ఎవరైనా అంటే చెప్పులతో కొట్టండని చెప్పారు. అక్కడితో ఆగకుండా.. సభలో పాల్గొన్న కార్తకర్తలు, ప్రజలు చెప్పులు ఎత్తి చూపించాలని పిలుపునిచ్చారు. ఇలాంటి పొత్తుల ప్రచారం జరగడం వల్ల బీజేపీ, బీఆరెస్ ఒక్కటేననే బలమైన ప్రచారం జరుగుతోందని దాని వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని బండి సంజయ్ భావిస్తున్నారు. దాని నుంచి నుంచి బయట పడటానికి ఇప్పుడు కాషాయ రాష్ట్ర నాయకులు ప్రయత్నిస్తూంటే తాజాగా పొత్తుల అంశం ప్రచారంలోకి వచ్చింది. అయితే కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో సీబీఐ నోటీసులు ఇవ్వడంతో బీజేపీకి మరింత బలం చేకూరుతోంది. ఒక వేళ కవిత అరెస్ట్ అయితే పొత్తులు అనే మాట ఉండకపోవచ్చని అంటున్నారు. బీఆర్ఎస్ తరపున పోటీ చేసే అభ్యర్థులపైనా స్పష్టత లేదు. చేవెళ్ల పార్లమెంటు స్థానం నుంచి ప్రస్తుత ఎంపీ రంజిత్ రెడ్డి పోటీలో ఉంటారని కేటీఆర్ ప్రకటించారు. ఆయన కూడా కాంగ్రెస్ నుంచి పోటీ చేసేందుకు ప్రయత్నించగా, ఆ పార్టీ పెద్దలు నిరాకరించారు. ఈ విషయాన్ని మాజీ మంత్రి మల్లారెడ్డి కూడా నేరుగానేచెప్పారు. అయినా బీఆరెస్ కూడా రంజిత్ రెడ్డి మినహా మరొకరిని ప్రకటించడం లేదు. మిగతా స్థానాల్లో పోటీ చేసేందుకు ఒకరిద్దరు మినహా ఎవరూ ముందుకు రావడం లేదు. పార్టీ నాయకత్వం ఫండ్ ఇస్తే తప్ప పోటీ చేయలేమని నిరానక్తతను వ్యక్తం చేస్తున్నారు. ఖర్చు చేసినా గెలుస్తామన్న ధీమా కూడా లేకపోవడం ఒక కారణంగా చెబుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవడం.. కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీలు అమలు చేస్తూ ప్రజల్లోకి వెళ్తూండటంతో.. అంత త్వరగా ప్రజలు బీఆర్ఎస్ వైపు మళ్లుతారని అనుకోవడం లేదు. అందుకే పార్టీ నేతలు పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. నోటిఫికేషన్ వచ్చిన తర్వాతనే అభ్యర్థులను ఖరారు చేసే అవకాశం ఉంది. బలమైన అభ్యర్థుల్ని నిలబెట్టకపోతే.. ముందే రేసు నుంచి వైదొలిగినట్లు అవుతుంది పరిస్థితి. ప్రస్తుతం బీఆర్ఎస్‌కు సానుకూల వాతావరణం కనిపించడం లేదు. పోటీ చేసి ఒకటి, రెండు స్థానాలకు పరిమితమైతే ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతాయి. బీజేపీతో పొత్తులు పెట్టుకుంటే.. తాత్కలికంగా అయినా చాలా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అనుకుంటున్నారు. కానీ ఢిల్లీ నేతలు ఏ అభిప్రాయం వ్యక్తం చేయకపోయినా కే బీజేపీ రాష్ట్ర నాయకత్వంలో ఇద్దరు ముగ్గురు మినహా అందరూ బీఆరెస్ అంటేనే భగ్గుమంటున్నారు. దీంతో పొత్తులపై అడుగు ముందుకు పడటం లేదు.

రష్యా దాడి వల్ల తమ దేశానికి చెందిన 31 వేల మంది సైనికులు మృతి

- ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్‌స్కీ వెల్లడి

కీవ్ : రష్యా దాడి వల్ల తమ దేశానికి చెందిన 31 వేల మంది సైనికులు చనిపోయినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్‌స్కీ తెలిపారు. అయితే రెండేళ్లుగా సాగుతున్న యుద్ధంలో ఎంత మంది సైనికులు గాయపడ్డారన్న విషయాన్ని వెల్లడించబోనని జెలెన్‌స్కీ చెప్పారు. ఎందుకంటే ఆ అంశం రష్యా సైన్యానికి ఊతం ఇచ్చినట్లుగా ఉంటుందని ఆయన అన్నారు. ఇప్పటి వరకు ఉక్రెయిన్ అధికారికంగా మృతుల సంఖ్యను వెల్లడించిన సందర్భాలు తక్కువే. కానీ కొందరి అంచనాల ప్రకారం ఆ సంఖ్య భారీగానే ఉంటుందని భావిస్తున్నారు.ఆదివారం జెలెన్‌స్కీ మృతుల వివరాలను వెల్లడించారు. మృతుల సంఖ్యపై రష్యా తప్పుడు సమాచారం ఇస్తోందని, అందుకే మృతి చెందిన ఉక్రెయిన్ సైనికుల సంఖ్యను ప్రకటించినట్లు జెలెన్‌స్కీ చెప్పారు. తాజా యుద్ధంలో ఇప్పటి వరకు 31000 మంది ఉక్రెయిన్ సైనికులు చనిపోయారని, మూడు లక్షలో లేక లక్షన్నరో కాదు అని ఆయన అన్నారు. పుతిన్ బృందం చెబుతున్నది నిజం కాదు అని, కానీ తమకు జరిగిన నష్టం తీవ్రమైందే అని ఆయన అన్నారు.యుద్ధంలో సాధారణ పౌరులు చనిపోయిన సంఖ్యను ఆయన వెల్లడించలేదు. కానీ రష్యా ఆక్రమిత ఉక్రెయిన్ భూభాగంలో వేల సంఖ్యలో పౌరులు మృతిచెందినట్లు భావిస్తున్నామని అన్నారు. హత్యకు గురైనవారు, వేధింపులకు గురైనవారు, డిపోర్టేషన్‌కు గురైనవారి సంఖ్య తెలియదన్నారు.రష్యా దాడిలో సుమారు 70 వేల మంది ఉక్రెయిన్ సైనికులు మృతిచెందినట్లు గత ఆగస్టులో అమెరికా తెలిపింది. సుమారు లక్షా 20 వేల మంది గాయపడి ఉంటారని పేర్కొన్నది. అయితే ఈ యుద్ధంలో రష్యాకు చెందిన 1,80,000 మంది సైనికులు మృతిచెందారని జెలెన్‌స్కీ తెలిపారు. వేల సంఖ్యలో రష్యన్లు గాయపడినట్లు ఆయన చెప్పారు.రష్యా సైన్యంలో ఉన్న 45 వేల మంది మృతి చెంది ఉంటారని, వారికి సంబంధించిన వివరాలను ఓ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు ఓ మీడియా ద్వారా తెలుస్తోంది. రష్యా సైనికుల మృతిపై బ్రిటన్ రక్షణశాఖ కూడా ఓ ప్రకటన చేసింది. సుమారు మూడున్నర లక్షల మంది రష్యా సైనికులు ప్రాణాలు కోల్పోయి ఉంటారని బ్రిటన్ వెల్లడించింది.

డ్రగ్స్ కేసులో బీజేపీ నేత కుమారుడు

హైదరాబాద్ : హైదరాబాద్ పోలీసులు నగరంలో మరోసారి భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. గచ్చిబౌలిలోని రాడిసన్ హోటల్ లో ఆదివారం రాత్రి ఓ బీజేపీ నేత కుమారుడు కొందరికి విందు ఏర్పాటు చేశాడు. ఈ పార్టీలో డ్రగ్స్ వాడుతున్నట్లు గుర్తించిన పోలీసులు దాడి చేసి.. హోటల్ లో కొకైన్ స్వాధీనం చేసుకున్నారు. సదరు బీజేపీ నేత కుమారుడు సహా మరో ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే, ఈ కేసులో పట్టుబడిన వారిలో మాజీ సీఎం రోశయ్య మనవడు సైతం ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేస్తున్నారు. తాజాగా గచ్చిబౌలిలోని ఓ స్టార్ హోటల్‌లో కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. ఈ కేసులో ముగ్గురుని అదుపులోకి తీసుకున్న పోలీసులు డ్రగ్స్ ఎక్కడి నుండి వచ్చింది అనే కోణంలో విచారిస్తున్నారుడ్రగ్స్ ప్రస్తుతం నగర వ్యాప్తంగా మారుమోగుతున్న పేరు. ఓవైపు డ్రగ్స్ కుదరకపోతే గంజాయి. ఇలా ఏదో ఒక రూపంలో మాదక ద్రవ్యాలు రోజు పట్టుబడుతూనే ఉన్నాయి. గచ్చిబౌలిలోని ఒక స్టార్ హోటల్లో పార్టీ చేసుకునేందుకు వచ్చిన ముగ్గురు వ్యక్తులు కోకైన్ సేవిస్తున్నట్లు తెలుసుకున్న పోలీసులు సోదాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ముగ్గురిని అరెస్టు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. అయితే వీరిలో ఒకరిని భారతీయ జనతా పార్టీ నేత, వ్యాపారవేత్త కుమారుడు యోగానంద కుమారుడు వివేకానందగా గుర్తించారు పోలీసులు. దీంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ముమ్మరం చేశారు పోలీసులు.వీరు ఈ కొకైన్‌ను ఎక్కడి నుండి తెప్పించుకున్నారు. ఎవరు ఇచ్చారు. ఎక్కడి నుండి వచ్చింది అనే కోణంలో విచారణ చేస్తున్నారు పోలీసులు. ఇటీవల కాలంలో ఓ హీరో ప్రియురాలి వద్ద నుండి పెద్ద మొత్తంలో డ్రగ్స్ స్వాధీనం చేసుకున్న పోలీసులు.. తాజాగా ఓ రాజకీయ కుమారుడు నుంచి కోకైన్ స్వాధీనం చేసుకోవడం కలకలం రేపుతోంది. మరోవైపు ఇటీవల యూట్యూబర్ షణ్ముఖ జస్వంత్ గంజాయి సేవిస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుబట్టారు.

బుచ్చయ్యకే రాజమండ్రి రూరల్

రాజమండ్రి : తెలుగుదేశం-జనసేన ఉమ్మడి అభ్యర్థుల తొలి జాబితా విడుదలకావడంతో చాలా నియోజకవర్గంలో చిక్కుముడులన్నీ వీడిపోయాయి. అభ్యర్థులు ఖరారైన చోట చిన్నపాటి అలకలు, అసంతృప్తులు చోటుచేసుకుంటుండగా... చంద్రబాబు స్వయంగా రంగంలోకి దిగి వారిని పిలిపించి మాట్లుడుతున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చి బుజ్జగిస్తున్నారు. కానీ ఇంకా అభ్యర్థులను ప్రకటించని చోటే ఇబ్బందులు వీడటం లేదు. తెలుగుదేశం కంచుకోటలపై జనసేన గురిపెట్టడం...టిక్కెట్ మాదేనంటే మాదేనని ఎవరికి వారు ప్రకటించుకోవడం అధినేతలకు తలనొప్పిగా మారింది. ముఖ్యంగా రాజమండ్రి రూరల్ నియోజవర్గం అభ్యర్థి ఎంపిక అటు చంద్రబాబుకు, ఇటు పవన్ కల్యాణ్ కు ఇబ్బందిగా మారింది.గోరంట్ల బుచ్చయ్య చౌదరి..కాకలుతీరిన రాజకీయ నాయకుడు. ఎన్టీఆర్ హయాం నుంచి తెలుగుదేశం పార్టీనే అంటిపెట్టుకుని ఉన్న నిస్వార్థ సేవకుడు. ఇప్పటికే ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆయన 75 ఏళ్ల వయసులోనూ యువకుల మాదిరిగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారు. గత ఎన్నికల్లో జగన్ గాలిలోనూ ఎదురునిలిచి గెలిచి సత్తా చాటారు. వైసీపీపై ఒంటికాలిపై లేచే బుచ్చయ్య అంటే అటు చంద్రబాబుకు, తెలుగుదేశం నేతలకు ఎంతో అభిమానం. ఇప్పటికీ రాజకీయాల నుంచి విరమించేది లేదని స్పష్టంగా ప్రకటించిన బుచ్చయ్యచౌదరి..మరోసారి రాజమండ్రి రూరల్ నియోజకవర్గం నుంచి పోటీలో ఉన్నారు. అయితే ఈసీటు జనసేనకోరుతోంది. ఇప్పటికే రాజమండ్రి అర్బన్ తెలుగుదేశం అభ్యర్థిగా ఆదిరెడ్డి వాసు పేరు ప్రకటించినందున రూరల్ సీటు తమకు కేటాయించాలని పవన్ కల్యాణ్ గట్టిగా పట్టుబడుతున్నారు. దీనికి ఒక కారణం ఉంది. జనసేనలో కీలకంగా వ్యవహరించే పది నాయకుల్లో కందుల దుర్గేశ్ ఒకరు. పార్టీ ఆవిర్భావం నుంచి పవన్ వెంటే నడుస్తున్న దుర్గేశ్... తూర్పుగోదావరి జిల్లాకు ఆ పార్టీ అధ్యక్షుడు కూడా. రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో పట్టు సాధించిన దుర్గేశ్....ఆ సీటు కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ మధ్య జగన్ తో భేటీ అనంతరం రాజమండ్రి రూరల్ సీటు తనదేనంటూ ప్రకటించడంపై బుచ్చయ్యచౌదరి మండిపడ్డారు. సిట్టింగ్ ఎమ్మెల్యేను తనను కాదని ఈ సీటు జనసేనకు ఎలా కేటాయిస్తారని ఆయన కందుల దుర్గేశ్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే పొత్తుల సమయంలోనే చంద్రబాబు పవన్ కు చాలా క్లారిటీగా చెప్పారని తెలిసింది. సిట్టింగ్ ఎమ్మెల్యేల సీట్లు తప్ప..మిగిలినవి ఇవ్వడానికి ఓకే అన్నట్లు సమాచారం. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు తన వెంటే ఉన్న వారికి ఇప్పుడు సీట్లు నిరాకరిస్తే...ప్రజలకు, కార్యకర్తలకు రాంగ్ మెసేజ్ వెళుతందని సర్దిచెప్పినట్లు తెలిసింది.రాజమండ్రి రూరల్ సీటు ఆశించిన కందుల దుర్గేశ్ కు జనసేన తరఫున నిడదవోలు సీటు కేటాయించబోతున్నట్లు తెలిసింది. నిడదవోలు రాజమండ్రికి సమీపంలోనే ఉండటం..ఇక్కడ కూడా జనసేనకు పట్టు ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈమేరకు పవన్ దుర్గేశ్ కు స్పష్టతనిచ్చారని తెలిసింది. శనివారం మధ్యాహ్నం సీట్లు ప్రకటించాక పవన్ మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయానికి దుర్గేశ్‌ను పిలిపించి మాట్లాడారు. రాజమహేంద్రవరం గ్రామీణం నుంచి తెలుగుదేశం సిటింగ్ ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరి బరిలో దిగుతున్నట్లు దుర్గేశ్‌కు పవన్ స్వయంగా చెప్పారు. నిడదవోలు నుంచి దుర్గేశ్ బరిలో దిగుతుండటంతో ఉత్కంఠకు తెరపడింది. కార్యకర్తలు, నేతలతో మాట్లాడిన తర్వాతే తన అభిప్రాయం చెబుతానని కందుల దుర్గేశ్ పవన్ కు చెప్పారు. ఆయన మాటలు చూస్తుంటే నిడదవోలు వెళ్లేందుకు అంగీకరించినట్లే తెలుస్తోంది. పొత్తు నేపథ్యంలో రెండు పార్టీల అధినేతలపైనా ఒత్తిళ్లు ఉంటాయి. దీని వల్ల నిర్ణయాలు మార్చుకోవాల్సిన పరిస్థితులు ఎదురవుతాయని...వారి పరిస్థితిని తాను అర్థం చేసుకోగలనన్నారు. నిడదవోలులోనూ తెలుగుదేశం పార్టీకి మంచి పట్టుందని....ఖచ్చితంగా గెలిచే సీటు తమకు ఇస్తున్నప్పుడు తాము కూడా ఒక మెట్టు దిగాల్సిందేనన్నారు. పార్టీ ఎక్కడి నుంచి పోటీచేయమన్నా చేస్తానన్న కందుల దుర్గేశ్..ఎట్టిపరిస్థితుల్లోనూ జనసేనను వీడేది లేదని, స్వతంత్రంగా పోటీచేసే ఆలోచనల లేవన్నారు.

పావలా...పవన్... వైసీపీ బాధేంటే...

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కీలక పరిణామం పూర్తయింది. టీడీపీ, జనసేన మధ్య సీట్ల సర్దుబాటు పూర్తయింది. ఏ సీట్లలో పోటీ చేయాలో కూడా ఓ నిర్ణయానికి వచ్చారు. బీజేపీ పొత్తులోకి వస్తే ఏ సీట్లు కేటాయించాలన్నదానిపైనా ఓ నిర్ణయానికి వచ్చారు జనసేన పార్టీకి 24 అసెంబ్లీ , మూడు పార్లమెంట్ సీట్లను కేటాయించారు. పట్టుదలకు పోయి ఎక్కువ సీట్లలో పోటీ చేయడం కన్నా... ఖచ్చితంగా గెలిచే సీట్లలోనే పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్నామని పవన్ కల్యాణ్ తెలిపారు. అయితే పవన్ 24 సీట్లే తీసుకున్నారంటూ.. వైసీపీ వైపు నుంచి విమర్శలు ప్రారంభమయ్యాయి. టీడీపీకి పార్టీని అమ్మేశారని ఒకరు.. విలీనం చేసి ఉపాధ్యక్ష పదవి తీసుకోవచ్చు కదా అని ఇంకొకరు విమర్శించడం ప్రారంభించారు. అయితే జనసేన ఎన్ని సీట్లలో పోటీ చేస్తే వైసీపీకి ఎందుకనే ప్రశ్న సహజంగానే ఎవరికైనా వస్తుంది. అంతగా బాధపడాలనుకుంటే.. జనసేన నేతలు బాధపడతారు. జనసేన గత ఎన్నికల్లో ఆరు శాతం లోపు సీట్లు తెచ్చుకుంది. ఒక్క ఎమ్మెల్యే సీటును అతి తక్కువ మెజార్టీతో గెలుచుకున్నారు. స్వయంగా పవన్ కల్యాణ్ రెండు చోట్ల ఓడిపోయారు. అదే సమయంలో పదేళ్లు అయినా పార్టీ నిర్మాణం పూర్తి స్థాయిలో జరగలేదు. ఎలక్షనీరింగ్ చేయగల వ్యవస్థలు ఏర్పాటు కాలేదు. ఇలా అన్నీ ఆలోచించుకుని పవన్ కల్యాణ్ ఓట్లు చీలకూడదని నిర్ణయం తీసుకున్నారు. అయితే వైఎస్ఆర్‌సీపీ నేతలు మాత్రం మొదటి నుంచి పవన్ ఏవో కొన్ని సీట్లు తీసుకుని పోటీ చేస్తారని ప్రచారం చేస్తూ వస్తున్నారు. ఆయనకు అరవై సీట్లు ఇస్తారని..డెబ్భై సీట్లు ఇస్తారని కూడా ఆ పార్టీ సోషల్ మీడియా ప్రచారం చేసింది. జనసేన పార్టీకి అంత హైప్ ఎందుకు